## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ఎరుకల సంఘం నేత

నీలగిరి, జూన్ 29 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ శుక్రవారం రాత్రి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివాసీల, ఎరుకుల హక్కుల కోసం పోరాడుతున్న నర్సింహను కేసీఆర్ అభినందించారు. ఆయన వెంట ఆదివాసీ ఎరుకల హక్కుల సంఘం నాయకులు ఉన్నారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నర్సింహ

## రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- శివన్నగూడెం, కిష్టారాయపల్లి సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష

మునుగోడు, జూన్29 : శివన్నగూడెం, కిష్టారాయపల్లి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో శనివారం చండూరు, దేవరకొండ ఆర్డీఓలతో ఆయన సమీక్ష నిర్వహించారు. శివన్నగూడెం, కిష్టారాయపల్లి ప్రాజెక్టుల కింద ముంపునకు గురువుతున్న గ్రామాల్లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూ పరిహారం విషయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భూ సేకరణ విలువను రీ సర్వే చేయాలని, హౌస్ స్ట్రక్చర్ రీవాల్యుయేషన్‌లో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ముంపు ప్రాంత్రాల్లో ఇప్పటి వరకు గుర్తించని ఇండ్లు, భూములు ఏమైనా ఉంటే వాటిని కూడా గుర్తించాలన్నారు. భూసేకరణ చేయకుండా మిగిలిపోయిన భూములను సర్వే చేసి ఆ భూములు కలిగిన రైతులకు కూడా నష్టపరిహారం అందేలా చూడాలని చెప్పారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా 18 ఏండ్లు నిండిన యువకుల వయస్సుకు సంబంధించి కటాఫ్ డేట్ పెంచాలని తెలిపారు.



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన

మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న పలు శాఖల ప్రభుత్వ కా ర్యాలయ భవనాలను వాటి స్థలాలను ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసం అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉంటే ఒకటే దగ్గర ఉంటే బాగుంటుందన్నారు.మండల కేంద్రంలో పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కళాశాలల భవనాల నిర్మాణానికి సరిపడా అనువైన స్థలం గుర్తించాలన్నారు. వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయ భవనాలు శిథిలావస్థలో ఎన్ని ఉన్నాయి వాటి నిర్మాణానికి భూమి విస్తీర్ణం ఎంత ఉందని సర్వే చేసి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వశాఖల కార్యాలయ భవనాలు ఒకే దగ్గర ఉండడానికి నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని అధికారులకు హామీ ఇచ్చారు.

## 'పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి'

మిర్యాలగూడ, జూన్ 29 : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు అందిస్తామని చెపుతుండడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాయించు నర్సింహ, చిలకల మురళీయాదవ్, మహేశ్వరపు నరేశ్, ఎర్రవెల్లి గంగాధర్, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలగిరి ఆశోక్

## బకల్‌వాడీ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

మిర్యాలగూడ, జూన్ 29 : పట్టణంలోని బకల్‌వాడి పాఠశాలలో ప్రతి నాలుగో శనివారం విద్యార్థులతో సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానో పాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు బాలవికాసం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్, తెలుగు మీడియంలో కథలు చెప్పడం, చదవడం, రాయడం, పాడడం, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శారీరక, మానసిక వికాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, జియావుద్దిన్, భాను, శైలజ, నీలిమా, పద్మజ, వెంకయ్య, సైదులు, అనిత పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు.

## 'అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలి'

నల్లగొండ రూరల్, జూన్ 29 : సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధిగా సమయపాలన పాటించాలని రాములబండ ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ యాదమ్మ సూచించారు. అప్పాజీపేటలో శనివారం నిర్వహించిన రాములబండ సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలను చిన్నారులు , గర్భిణులు,బాలింతలకు సకాలంలో అందించాలన్నారు. ఐదేండ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్ వైజర్ యాదమ్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

**CHANGE OF NAME**
I, MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO, R/o 1-4-249/102/1/B/19/ 1/A; Balaji Nagar, SURYAPET, SURYAPETdist. T.G. hereby state that my name recorded in my SSC certificate as M V NAGESHWAR RAO S/o RAMA RAO. I changed my name as per Aadhar card as MANDADHI NAGESHWAR RAO S/o MANDADHI RAMA RAO. Hence both names are same.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

# పది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి

- పీఏసీఎస్ సమావేశాల్లో రైతుల విజ్ఞప్తి

నల్లగొండ రూరల్, జూన్ 29 : రైతుబంధు (భరోసా) అమలు కోసం గొల్లగూడెం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో శనివారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. మెజార్టీ రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార సంఘం కార్యాలయ డిప్యూటీ రిజిస్టర్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు చాలా వరకు 5 ఎకరాల వరకు రైతుబంధు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ పొందే విశ్రాంత ఉద్యోగులకు రైతుబంధు నిలిపివేయాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెప్పారు. పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఓ శ్రీనివాస్, వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, డైరెక్టర్లు దేప వెంకట్‌రెడ్డి, రుద్రాక్ష వెంకన్న, హాషం,రేణుక, ఆంజయ్య, ఎల్లయ్య, మందడి వెంకట్‌రెడ్డి, సీఈఓ అనంతరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, రిజిష్టర్లు శివకుమార్, మహ్మద్ అలీ పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : గొల్లగూడెం పీఏసీఎస్‌లో అభిప్రాయాలు సేకరిస్తున్న గోలి శ్రీనివాస్

మిర్యాలగూడ : తడకమళ్ల, ఆలగడప, మిర్యాలగూడ పీఏసీఎస్ కేంద్రా ల్లో శనివారం ప్రత్యేక మహాజన సభ డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన సాగుదారులకు సాయం అందించేందుకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు పాదూరి సంజీవరెడ్డి, వెలిశెట్టి రామకృష్ణ, వైస్ చైర్మన్ వి.వెంకటేశ్వర్లు, ఏడీఏ పి.నాగమణి, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఏఓ సరిత, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

### నిత్యం 9 సంఘాల్లో సమావేశాలు : డీసీఓ

చిట్యాల, జూన్ 29 : రైతు బంధు, రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వ ఆదేశానుసారం రైతుల నుంచి సలహాలు, సూచనల స్వీకరించేందుకు రోజు తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు డీసీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం చిట్యాల, వెలిమినేడు, గుండ్రపల్లి పీఏసీఎస్‌ల అధ్యక్షులు సుంకరి మల్లేశ్ గౌడ్, ఏనుగు రఘుమారెడ్డి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. అనంతరం డీసీఓ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 43 సంఘాల్లో ఈ నెల 29 నుంచి జూలై 4 వరకు తాను, డిప్యూటీ ఆడిట్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో అన్ని పీఏసీఎస్‌ల్లో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు ఆయన వివరించారు. చిట్యాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, జగిని భిక్షంరెడ్డి, పోకల దేవదాసు, మేడిశెట్టి ఉమాశంకర్, వెలిమినేడులో పిశాటి భీష్మారెడ్డి, బొంతల అంజిరెడ్డి, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, జూన్ 29 : జిల్లాలో ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కస్తామని, క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి ధరణి సమస్యలు, పరిష్కారాలపై రెవెన్యూ శాఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ సీసీఎల్ఏ ఇన్‌చార్జి నవీన్ మిట్టల్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన ధరణి సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. పెండింగ్‌లోన్న ధరణి అప్లికేషన్లను మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, త్వరలోనే జిల్లాలోన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని ఆర్డీఓలు, తాసీల్దార్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వచ్చే శనివారం వరకు ఎలాంటి పెండింగ్‌లు లేకుండా చూడాలన్నారు. వీటిలో కోర్టు, నాలా, పీఓబీ కేసులు, రివర్స్ బ్యాక్ కేసులు అన్నింటిని పరిష్కరి ంచాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతీలాల్, వివిధ శాఖల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి పక్కన అదనపు కలెక్టర్ శ్రీనివాస్

## అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

శాలిగౌరారం, జూన్ 29 : విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తేనే మంచి గుర్తింపు వస్తుందని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శాలిగౌరారం ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన రేఖల లక్ష్మయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా బైరవునిబండ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం లక్ష్మయ్యను శాలువాలు, మెమోంటోతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, ఎంఈఓ నాగయ్య, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



లక్ష్మయ్యను సన్మానిస్తున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

### సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి : ఎంఈఓ

చిట్యాల : ఉద్యోగ విరమణ అనంతరం ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎంఈఓ నర్సింహ అన్నారు. మండ లంలోని ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బుద్ధ కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం బుద్ధ కృష్ణమూర్తి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో టీపీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్, బోధనం వెంకట్‌రెడ్డి, దూదిగామ స్వామి, బాదం బిక్షపతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మహిళా విభాగం అధ్యక్షురాలు పందిరి గీత, మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి, జూన్ 29: తెలుగు ఉపాధ్యాయులు, యోగా గురువు మాదగోని శంకరయ్య, ఉపాధ్యాయుడు దాసోజు రవికుమార్ భాష పండితుల అప్‌గ్రేడేషన్‌లో పదోన్నతి పొందారు. దాంతో నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలోని తెలుగు విభాగంలో సృజన సాహితీ వేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వేదిక కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ తేజస్వీని సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు పెండోట సోము, అధ్యాపకులు కృష్ణకౌండిన్య, ప్రముఖ సాహితీ వేత్త రఘువీర్‌ప్రతాప్, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాదగోని శంకరయ్య, దాసోజు రవికుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

## దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: సీఐ



నిడమనూరు: సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జనార్దన్ గౌడ్

నిడమనూరు, జూన్ 29 : వ్యాపారులు దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హాలియా సీఐ జనార్దన్‌గౌడ్ అన్నారు. నిడమనూరు పోలీస్ స్టేషన్ లో శనివారం కిరాణా, స్వర్ణకార, హెయిర్ సెలూన్ అసోసియేషన్ సభ్యులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో జరిగే అసాంఘిక చర్యలను అరికట్టేందుకు, నేరస్తులను గుర్తించేందుకు కెమెరాల నిఘా కీలకమన్నారు. వ్యాపారులు బాధ్యతగా భావించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో నిడమనూరు ఎస్ఐ జి.గోపాల్ రావు, ఏఎస్ఐ జోజి, వ్యాపారులు ఓరుగంటి కృష్ణమూర్తి, వసంతరావు, కృష్ణమాచారి, నేతాల వెంకటేశ్వర్లు, పాలచర్ల పవన్, వెంకటచారి, విరిగినేని రాం రహీం, ముకేశ్, రామకృష్ణ, హనుమంతు, రాములు పాల్గొన్నారు.

### పవర్ ప్లాంట్ నిర్వాసితుల డబ్బులు డ్రా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

- ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

మిర్యాలగూడ, జూన్ 29 : దామరచర్ల మండలంలోని థర్మల్ పవర్ ప్లాంట్ భూనిర్వాసితులకు మంజూరైన నిధులను అక్రమంగా డ్రా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయం నుంచి చెక్కులను దొంగిలించి సంతకం ఫోర్జరీ చేసి లక్షలాది రూపాయలను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారి నుంచి డబ్బులు రికవరీ చేసి చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అలాగే నిజమైన భూనిర్వాసితులకు డబ్బులు ఇవ్వకుండా కమీషన్ ఇచ్చిన వారికే చెక్కులు అందిస్తున్నారని అన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతపత్రం అందజేశారు. కార్యక్రమం లో పోతుగంటి కాశీ, వస్కుల సైదమ్మ, ధీరావత్ మోహన్‌నాయక్, రామాంజి, జ్యోతి, చంద్రకళ, సందీప్ పాల్గొన్నారు.

### నేడు విశ్వబ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

మిర్యాలగూడటౌన్, జూన్ 29 : నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణసేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని నందిపహాడ్ జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి వనపర్తి డిప్యూటీ కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ మిర్యాలగూడ కోకన్వీనర్ తాడోజు శ్రీనివాసా చారి, నారా బత్తుల శ్రీనివాసాచారి, సంఘం మండలాధ్యక్షుడు ఈశ్వరాచారి పాల్గొన్నారు.

### 'డీసీసీబీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి'

మిర్యాలగూడ, జూన్ 29 : డీసీసీబీ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలకే సామాజిక న్యాయం అంటుందే తప్పా చేతల్లో మాత్రం కనబరచడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే సామాజిక న్యాయం పాటించి 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు డీసీసీబీ చైర్మన్ అవకాశం కల్పించాలన్నారు.

### కేవీకేకు రెండు అవార్డులు

త్రిపురారం, జూన్ 29 : మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రానికి రెండు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 నుంచి 27వరకు ఏపీలోని రాజమండ్రిలో జరిగిన వార్షిక జోనల్ వర్క్‌షాప్‌లో భాగంగా రెండు అవార్డులను అందించినట్లు పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన 72 కేవీకేల ప్రజాప్రతినిధులు హాజరయ్యారని, అందు లో నేరుగా విత్తే పద్ధతికి కంపసాగర్ కేవీకేకు అవార్డు రావడం వచ్చినట్లు పేర్కొన్నారు. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ అటారి జోన్‌లో రైతులకు సమాచారం అందించడంలో మొదటి స్థానం ఉన్నందుకు అవార్డు వచ్చినట్లు వివరించారు. రెండు ఉత్తమ అవార్డులు రావడం పై కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూన్ 29 : మాధారం కలాన్ గ్రామానికి చెందిన ఉంద్రాతి కలమ్మ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అదే గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో ఆమె తో పాటు పదోతరగతి పూర్తి చేసిన స్నేహితులు. కలమ్మ తండ్రి మరణవార్త తెలుసుకొని రూ.5వేలు విరాళం సేకరించి శనివారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో రమ పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కొండమల్లేపల్లి, జూన్ 29 : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ జెండా ఆవిష్కరించి, అనంతరం జనప్రియ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారాని తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ 327 కార్మిక నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఇనుగాల శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు నిరంజన్ అలీ, సురేశ్‌కుమార్, భూపాల్‌రెడ్డి, ప్రభాకర్, దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఉట్కూరివేమన్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్య, మహ్మద్ యూనిస్ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే బాలూనాయక్‌ను సన్మానిస్తున్న విద్యుత్ కార్మిక సంఘం నాయకులు

### మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

చందంపేట(దేవరకొండ) : మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. దేవరకొండలో శనివారం నిర్వహించిన సెర్ప్ సొసైటి, ఏపీఎం, సీసీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళ సంఘం సభ్యురాలికు వడ్డీ లేని రుణాలు పొంది సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీలు జాన్‌యాదవ్, బిక్కు నాయ, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్, సిరాజ్ ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, పాపానాయక్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్‌నాయక్, సుభాశ్, ఏపీఎం వెలుగు జయప్రకాశ్ రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నివాళి

చందంపేట(నేరేడుగొమ్ము) : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇప్ప బాల్‌రెడ్డి దశదినకర్మ శనివారం తిమ్మాపురంలో జరిగింది. ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సం పం తెలిపాశారు. ఆయన వెంట జడ్పీటీసీ బాలూనాయక్, ఎంపీపీ వాంకునావత్ బిక్కునాయక్, ముక్కమల వెంకటయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలంయాదవ్ తదితరుల పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్ ఓ కల్యాణ్ చక్రవర్తి

మునుగోడు,జూన్ 29 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ కల్యాణ్‌చక్రవర్తి సూచించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రులోని పలు రికార్డులను పరిశీలించి, పేషంట్ల నమోదు,తదితర అంశాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రలోని పరిసరాలను పరిశీలించారు. సందర్భంగా స్థానిక వైద్యులు పలు సమస్యలను డీఎంహెచోవో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నర్మద, మాధురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ పరిసరాలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ కల్యాణ్‌చక్రవర్తి

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

చందంపేట, జూన్ 29 :మండలంలోని చిత్రియాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 6,7,8,9,10 తరగతుల విద్యార్థులకు చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి ఆర్థిక సాయంతో శనివారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాలె నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హెచ్‌ఎంగా పని చేసి పదవీ విరమణ పొందిన రమావత్ చందులాల్‌నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, చందునాయక్, శంకర్, కాకునూరి అంకులయ్య, బద్దెల వెంకటయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న జాలె నర్సింహారెడ్డి

### ప్రైవేట్ పాఠశాలల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి : కేవీపీఎస్

హాలియా, జూన్ 29 : ప్రైవేట్ పాఠశాలల విద్యావ్యాపారాన్ని అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను కోరారు. హాలియాలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాణమైన విద్య పేరుతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

పేద, మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రుల సంపాదన విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి సరిపోవడం లేదని వాపోయారు. సమావేశంలో నాయకులు దైద శ్రీను, దొంతాల నాగార్జున, దోరెపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, జీవన్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేయాలి : సీపీఎం

చిట్యాల, జూన్ 29 : అన్ని రకాల పంటలకు మద్దతు ధర కోసం పార్లమెంటులో చట్టం చేయాలని కోరుతూ సీపీఎం, రైతు సంఘం నాయకులు శనివారం చిట్యాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, అరూరి శ్రీను, శీల రాజయ్య, లడే రాములు, బొబ్బలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

### నేడు శిక్షణ తరగతులు

సీపీఎం నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులను ఆదివారం చిట్యాలలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ తెలిపారు. లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే తరగతులకు చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూరు మండలాలలోని శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపితే చర్యలు : టూటౌన్ సీఐ నాగార్జున

మిర్యాలగూడ, జూన్ 29 : నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి వాహనదారులపై చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ నాగార్జున అన్నారు. పట్టణంలో వాహనాలు తనిఖీ చేసి నంబర్ ప్లేట్లు లేకుండా వెళ్తున్న 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు వాహనదారులు తమ వెంట సంబంధిత పత్రాలతోపాటు తప్పకుండా వాహనానికి నంబర్ ప్లేట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



సీజ్ చేసిన వాహనాలతో పోలీసులు